తెలుగు డిజిటల్ పత్రిక

# వేద

(టీ మీడియా అనుబంధం)

అక్షరం ఆయుధం, వార్తే మార్గం

సోమవారం
06 జూలై 2026

నిజం నిష్పక్షపాతం
సమాజం కోసం
24/7 వార్తలు
డిజిటల్ యుగం
సత్యం మా లక్ష్యం

www.tmedia.net.in | /TMediaTeluguDigital | 7702034418 | సంపుట : 11 | సంచిక : 184 | పేజీలు : 8 | వెల : ₹ 5

# డిగ్రీ అర్హతతో ఎన్ఐసీఎల్‌లో 550 ఖాళీలు

## - తెలుగు రాష్ట్రాల్లోనూ పోస్టులు!

NEW INDIA ASSURANCE
The New India Assurance Co. Ltd

డిగ్రీ పూర్తి చేసి ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న అభ్యర్థులకు గుడ్‌న్యూస్. ప్రముఖ ప్రభుత్వ రంగ బీమా సంస్థ న్యూ ఇండియా అస్యూరెన్స్ కంపెనీ లిమిటెడ్ 550 అప్రెంటిస్ ట్రైనీ ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది.

### అప్రెంటిస్‌షిప్ ట్రైనీ పోస్టుల వివరాలు :
- మొత్తం ఖాళీలు : 550
- ఆంధ్రప్రదేశ్ – 17
- తెలంగాణ – 18

### అర్హతలు :
గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి ఏదైనా డిగ్రీ పాసై ఉండాలి లేదా తత్సమాన విద్యార్హతలు కలిగి ఉండాలి. స్థానిక భాషలో పరిజ్ఞానం ఉండాలి.

### వయోపరిమితి :
జూన్ 1, 2026 నాటికి కనిష్ఠం 21 ఏళ్ల నుంచి గరిష్ఠం 30 ఏళ్ల మధ్య ఉండాలి.
- ఎస్సీ/ఎస్టీ : 5 సంవత్సరాల సడలింపు
- ఓబీసీ : 3 సంవత్సరాల సడలింపు
- దివ్యాంగులు : 10 సంవత్సరాల సడలింపు

### స్టైపెండ్ :
సెలెక్ట్ అయిన అభ్యర్థులకు నెలకు రూ.12,300 స్టైపెండ్ లభిస్తుంది.

### అప్లికేషన్ ఫీజు :
- జనరల్/ఓబీసీ/ఈడబ్ల్యూఎస్ (పురుషులు) : రూ.944
- మహిళలు : రూ.708
- ఎస్సీ/ఎస్టీ/దివ్యాంగులు : రూ.236

### పరీక్ష విధానం :
- ఆన్‌లైన్ పరీక్ష (100 మార్కులు)
- జనరల్/ఫైనాన్షియల్ అవేర్నెస్ – 25
- జనరల్ ఇంగ్లీష్ – 25
- క్వాంటిటేటివ్ & రీజనింగ్ ఆప్టిట్యూడ్ – 25
- కంప్యూటర్ నాలెడ్జ్ – 25
- కాల వ్యవధి : 60 నిమిషాలు

### సెలక్షన్ ప్రాసెస్ :
ఆబ్జెక్టివ్ టైప్ ఆన్‌లైన్ పరీక్ష, అందులో ప్రతిభ, డాక్యుమెంట్ వెరిఫికేషన్, మెడికల్ ఎగ్జామినేషన్ ఆధారంగా ఎంపిక.

### దరఖాస్తు విధానం :
NATS పోర్టల్ https://nats.education.gov.in/ లో నమోదు చేసుకున్న తర్వాత, ఎన్ఐసీఎల్ అధికారిక ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయాలి.

### ముఖ్యమైన తేదీలు :
- ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభం : జూన్ 23, 2026
- దరఖాస్తుకు చివరి తేదీ : జూలై 6, 2026
- ఆన్‌లైన్ ఎగ్జామ్ (అబ్జెక్టివ్) : జూలై 12, 2026


# TS LAWCET 2026 కౌన్సెలింగ్ ప్రారంభం



తెలంగాణలో 3 సంవత్సరాల ఎల్ఎల్‌బీ (LL.B), 5 సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ లా కోర్సుల్లో ప్రవేశాల కోసం TS LAWCET 2026 తొలి దశ కౌన్సెలింగ్ నేడు ప్రారంభమైంది. అర్హత సాధించిన అభ్యర్థులు అధికారిక కౌన్సెలింగ్ పోర్టల్‌లో ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకోవాలి.

### ముఖ్యమైన తేదీలు
- ఆన్‌లైన్ నమోదు : జూలై 5 - జూలై 10, 2026
- సర్టిఫికేట్ వెరిఫికేషన్ : జూలై 6 - 9
- వెబ్ ఆప్షన్లు : జూలై 16 - 19
- వెబ్ ఆప్షన్ల సవరణ : జూలై 20
- సీటు కేటాయింపు : జూలై 24
- కాలేజీల్లో రిపోర్టింగ్ : జూలై 25 - 28

అభ్యర్థులు ముందుగా నమోదు చేసుకుని, ధ్రువపత్రాలు సిద్ధంగా ఉంచుకోవాలి. పూర్తి వివరాలకు అధికారిక పోర్టల్‌ను సందర్శించండి.



# CBSE మూడు భాషల విధానంపై కీలక సడలింపు

## 7-9 తరగతుల విద్యార్థులకు కేంద్రం ఊరట



- కేంద్ర మాధ్యమిక విద్యా మండలి అమలు చేస్తున్న మూడు భాషల విధానం ప్రకారం 7, 8, 9 తరగతుల్లో రెండు విదేశీ భాషలు చదివే విద్యార్థులు, 10వ తరగతి పరీక్షకు కొనసాగించేందుకు అనుమతి ఇచ్చింది.
- కొత్త విద్యా విధానం ప్రకారం మూడు భాషల విధానం అమలులో ఉన్నప్పటికీ, ప్రస్తుత చదువుతున్న విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా పరివర్తన కాలంలో వెసులుబాటు కల్పించారు.
- ప్రస్తుత 10వ తరగతి విద్యార్థులను కూడా ఈ కొత్త నిబంధన నుంచి మినహాయించారు.
- అయితే భవిష్యత్తులో 6వ తరగతిలో ప్రవేశించే విద్యార్థులకు కొత్త మూడు భాషల విధానం పూర్తిస్థాయిలో వర్తిస్తుంది.
- విద్యార్థులు, తల్లిదండ్రులు తాజా మార్గదర్శకాలను అనుసరించాలని సూచించింది.


## ఇతర ముఖ్యాంశాలు

### వర్షాలు - హెచ్చరిక

తెలుగు రాష్ట్రాల్లో మరో 3 రోజులు వర్షాలు హెచ్చరిక జారీ చేసిన వాతావరణ శాఖ. 2

### ప్రధాన రైతు సాయం

PM-KISAN 23వ విడత నిధులు రైతుల ఖాతాల్లో జమ. 3

### FIFA వరల్డ్ కప్ 2026

వరల్డ్ కప్ 2026 గ్రూపుల వివరాలు విడుదల. 7

### ఆరోగ్య చిట్కా

రోజుకు 8 గ్లాసుల నీరు తాగడం వల్ల ఆరోగ్యానికి మేలు. 8